గిరిజన సంస్కృతిని కాపాడాలి : గిరిజక సాంస్కృతిక యాత్ర ముగింపు సభలో వక్తలు



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : భారతీయ సంస్కృతి ఆదివాసీ సంస్కృతి నుంచే వచ్చిందని వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ జాతీయ కార్యదర్శి పి.సోమయాజులు అన్నారు. రాష్ట్ర వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ విజయ నగరం కేంద్రీయ విశ్వవిద్యాలయంతో కలసి నిర్వహించిన తూర్పు కనుమల గిరిజన సాంస్కృతిక యాత్ర ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆదివారం విశాఖ బీచ్ రోడ్‌లో ఆంధ్రా విశ్వవిద్యాలయం కన్వెన్షన్ హాలులో జరిగిన ముగింపు సభలో మాట్లాడుతూ మన సంస్కృతి, సభ్యత, సంప్రదాయాలు అరణ్యం నుంచే వచ్చాయని, సమాజానికి మార్గదర్శకులైన రుషులు, మునులు అక్కడే వుండేవారని అన్నారు. భారత్ కు బ్రిటీష్ వారు రాకముందు అడవులు ఆరోగ్యంగా వుండి దేశాన్ని రక్షించాయని, అటవీ ఫలసాయాన్ని బ్రిటీష్ వారు వ్యాపారం గా మార్చి అడవుల విస్తీర్ణాన్ని తగ్గించారని అన్నారు. గిరిజన హక్కుల పరిరక్షణ సంస్థ హిత రక్షా జాతీయ కార్యదర్శి గిరీష్ కుబేర్ మాట్లాడుతూ, గిరిజనులను అభివృద్ధి చేయాలంటే ముందుగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, బాషలను అర్థం చేసుకోవాలని సూచించారు. దేశంలోని విశ్వ విద్యాల యాలు ఆ పనిచేసి సూచన లివ్వాలని అప్పుడు అటవీ హక్కుల చట్టం, కమ్యూనిటీ హక్కులు, పీసా చట్టం పరిపూర్ణంగా అమలు అవుతాయని అభిప్రాయ పడ్డారు. విజయనగరం గిరిజన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కట్టు మణి మాట్లాడుతూ, మంచి విద్యను గిరిజనులకు అందించడం ద్వారా మాత్రమే వారి అభివద్ధి సాధ్య మవు తుందని చెప్పారు. గిరిజనులు ఏ పని చేసినా, ఎన్ని పంటలు పండించినా విద్య లేకపోవడం వల్ల నష్ట పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. గిరిజన పిల్లలు మధ్యలో చదువు మానేయకుండా ఉన్నత విద్య అభ్యసించాలని సూచించారు. అధ్యక్షత వహించిన కళ్యాణ్ ఆశ్రమ్ రాష్ట్ర అధ్యక్షుడు చెడ్డా గోపీనాథ్ మాట్లాడుతూ, 11 రోజుల పాటు జరిగిన యాత్రకు మంచి స్పందన లభించిందని, 22 ప్రాంతాలలో సభలు జరిగాయని అన్నారు. గిరజనేతరులలో గిరిజనుల పట్ల వున్న అపోహలను తొలగించి వారిలో సోదర భావం కల్పించడంలో యాత్ర విజయం సాధించిందని అన్నారు. ఈ సందర్భమగా యాత్రలో క్రీయాశీలంగా వ్యవహరించిన శక్తి సంస్థ నిర్వహకుడు డాక్టర్ పిరాట్ల శివరామకృష్ణ "గిరుల ఆరోగ్యమే పల్లపు ప్రాంతాల సౌభాగ్యం" పేరిట రాసిన తెలుగు, ఇంగ్లీషు పుస్తకాలను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రసాద రెడ్డి, గిరిజన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కట్టు మణి ఆవిష్కరించారు. ఆశ్రమ్ జాతీయ నాయకుడు హెచ్ కే నాగు ఈ పుస్తకాలను పరిచయం చేశారు. ఆ సందర్భంగా శివరామకృష్ణను సన్మానించారు. జైపూర్ రాజమాత మాయాంక్ కుమారి దేవ్, రాజ్య సభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు పాల్గొన్నారు. విమానం ఆలస్యమైన కారణంగా రాలేకపోయిన కేంద్ర గిరిజన శాఖామంత్రి అర్జున్ ముండా వీడియో ద్వారా సందేశాన్ని వినిపించారు. గిరిజనుల ధింసా నృత్యంతో కార్యక్రమం ప్రారంభమైంది.

మర్యాదపూర్వకంగా ఎస్ఐను కలిసిన బీజేపీ నాయకులు



విశాలాంధ్ర - గొలుగొండ : గొలుగొండ నూతన ఎస్సై కృష్ణారావు గారిని ఈ రోజు గొలుగొండ బిజెపి మండల అధ్యక్షుడు చందక గౌరీ నాయుడు బిజెపి కోర్ కమిటీ సభ్యులు పల్లా రమణ యాదవ్ అల్లూరు జిల్లా ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు కొంతమంది బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.

కోడిపందాలపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో తిమ్మాపురం సమీపంలో కోడిపందాల శిబిరం పై పోలీసులు దాడులు నిర్వహించారు. కోడి పందాలు జరుగుతున్నాయని సమాచారంతో దాడులు చేయడం తో రెండు కోళ్ల స్వాధీనం చేసు కుని ఒక వ్యక్తి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎ. విభూషణరావు తెలిపారు.

రామకృష్ణను పరామర్శించిన నేతలు



విశాలాంధ్ర - దేవీపట్నం : మండలం లోని ఇందుకూరుపేట జనసేన సీనియర్ నాయ కులు మట్ట రామకృష్ణ భార్య ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకొని జనసేన టిడిపి సమన్వయ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆదివారం వచ్చి రామకృష్ణ ను పరామర్శించడం జరి గింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండలం జనసేన అధ్యక్షులు పిఆర్పి శీను దేవీ పట్నం మండల సీనియర్ నాయకులు కట్టు మూరి వీరబాబు ఐన మిల్లి భద్రం కురసం వెంకన్న దొర మట్ట సందీప్ గ గొల్లపల్లి అరవింద్ మరియు జన సేన కార్యకర్తలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

10 వరకు ఇంటర్మీడియట్ ఫీజుకు గడువు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : ఇంటర్మీ డియట్ పబ్లిక్ పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులకు తత్కల్ పథకం ద్వారా అదనపు రుసుముతో ఈనెల 10వ తేదీ ఐదు గంటలులోగా చెల్లించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం అయిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు పరీక్ష ఫీజు చెల్లించని ఇంటర్మీడియట్ రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

కూలి డబ్బులు చెల్లించకుండా ఉడయించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి : సీపీఐ



విశాలాంధ్ర - దుంబ్రిగూడ : డ్రైనేజీ పనులు చేయించి కూలి డబ్బులు చెల్లించ కుండా ఉదయించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే సింహాచలం డిమాండ్ చేశారు. మండలంలోని లైగండ పంచాయితీ ఎల్ పనసపుట్ గ్రామంలోని ఆదివారం ఆయన సందర్శించారు. ఎల్ పనసపుట్టు గ్రామంలో డ్రైనేజీ పనుల నిమిత్తం గిరిజనులచే పనులు చేయించి సుమారు లక్ష 5వేల వరకు కూలీ డబ్బులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ కేవలం 30 వేలు మాత్రమే చెల్లించి మిగతా డబ్బులు చెల్లించకుండా ఉడా యించాడని ఆ గ్రామ గిరిజనులు తన దృష్టికి తీసుకొచ్చారని ఆయన పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అదేవిధంగా తుపాను కారణంగా సుమారు 30 ఎకరాల వరకు పంట నష్టపోయిన గిరిజనులకు ఇప్పటివరకు పరిహారం అందలేదని ఆయన తెలిపారు. తక్షణమే అధికారి యంత్రంగా స్పందించి కూలీ డబ్బులు చెల్లించకుండా ఉడా యించిన కాంట్రాక్టర్ సత్యనారాయణ పై చర్యలు తీసుకోవాలని, పంట నష్టపరిహారం చెల్లించి గిరిజనులు ఆదుకోవాలని ఆయన కోరారు.

గుండెపోటుతో వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఏగా విధులు నిర్వర్తిస్తున్న రేఖపల్లి అంబేత్కర్ కాలనీ కి చెందిన బుడుగుల వెంకటమ్మ (60) గుండె పోటుతో ఆదివారం ఉదయం ఐదు గంటలకు మృతి చెందినది. సమా చారం తెలుసుకున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మడకం రామకృష్ణ సిబ్బంది కలిసి మృతురాలి కుటుంబం ను పరామర్శించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకుకు మట్టి ఖర్చుల కు పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం లో చింతరెగుపల్లి వీఆర్వో పొడపాటి వినోద్, విఆర్ఏ మాచర్ల ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలి

జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ



విశాలాంధ్ర బ్యూరో - విశాఖ పట్నం : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఎటు వంటి లోటు పాట్లకు తావివ్వ కూడదని జీవీఎంసీ కమి షనర్ సీఎం సాయి కాంత్ వర్మ అధికారులను ఆదే శించారు. ఆదివారం ఆయన విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. మల్లికార్జున ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్, వర్చువల్ లలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లా డుతూ ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో ఎటువంటి లోటుపాట్లకు తావివ్వరాదని ముఖ్యంగా ప్లే గ్రౌండ్లో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్తు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమానికి హాజరవు తున్నందున వారికి సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, ప్రధాని ఇంజనీరు రవి కృష్ణంరాజు ఇతర ఉన్నదా అధికారులతో పాటు వర్చువల్ సమీక్షలో ప్రధాన వైద్యాధికారి పాల్గొన్నారు.

మానవత్వం చాటిన మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి

విశాలాంధ్ర - మారేడుమిల్లి : తెదేపా గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి అనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్య క్రమంలో భాగంగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి చింతూరు వెళుతూ ఉండగా మార్గం మధ్యలో మారేడుమిల్లి సమీపాన ప్రమాదకరమైన మలుపు వద్ద చింతూరు గ్రామానికి చెందిన వికలాంగుడు అదుపుతప్పి ప్రమాదానికి గురై స్పృహ కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. అటుగా వెళుతున్న మాజీ ఎమ్మెల్యే అతనిని గమనించి వెంటనే ఆ వ్యక్తిని చైతన్య రథం వాహనంలో మారేడుమిల్లి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడం జరిగింది. ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్య నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇంతటి మహోన్నతమైన మనసు సాటుకున్న మాజీ ఎమ్మెల్యే కు పలువురు హర్ష వ్యక్తం చేశారు.

పేద మత్స్యకార కుటుంబాలకు జనసేన నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయితీలో మూడు పేద మత్స్యకార కుటుంబాలకు పెందుర్తి నియోజకవర్గం జనసేన నేతలు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. జనసేన నాయకులు గొన్న రమాదేవి, కరణం నర్సింగరావు (కె.ఎన్.ఆర్), అర్జిల్లి అప్పలరాజు ఆర్థిక సహాయంతో తిత్తి ముసలయ్య, వాసుపల్లి రాము, చింతకాయల అమ్మోరు అనే మూడు పేద మత్స్యకార కుటుంబాలకు నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులను ఆదివారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో 77 వ వార్డు యువజన విభాగం ప్రెసిడెంట్ కొవిరి నర్సింగ్, సమ్మంగి అప్పారావు, చింతకాయల ముత్యాలు, సమ్మంగి లోవరాజు, కొవిరి శివ, అర్జిల్లి శ్రీను, చింతకాయల లక్ష్మణరావు తదితర జన సైనికులు పాల్గొన్నారు.

250 మందికి వైద్య సేవలు



విశాలాంధ్ర - రంపచోడవరం : రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజ మండ్రి వారి ఆధ్వర్యంలో రంప చోడవరం శివారు సిరిగిందల పాడు లో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయ నందజీ మహారాజ్ తెలిపారు. డాక్టర్ దాసరి ఉమా మహేష్ డాక్టర్ తలారీ వెంకట సుబ్బారావు డాక్టర్ రాయుడు శ్రీనివాస్ వైద్య సేవలు అందించగా 60 మందికి రక్త పరీక్షలు 11మందికి థైరాయిడ్ పరీక్షలు 19 మందికి ఎక్సరే లు 13మందికి ఫిజియో థెరఫీ చేసినట్లు స్వామీ జీ తెలిపారు. పరమహంస యోగానంద నేత్రాలయం వేమగిరి వారిచే కంటి వైద్య శిబిరం లో 13మందికి కళ్ళజోళ్ళు అందించారు. కంటి ఆపరేషన్ నిమిత్తం 11 మందిని వేమగిరి తరలించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో క్యాంపు కో -ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్ నక్కా చంటిబాబు సిబ్బంది పాల్గొన్నారు. శిబిరం కు వచ్చిన రోగులకు వారి సహాయకులకు అన్నదానం చేశామన్నారు.

టీడీపీలో 300 మంది చేరిక

విశాలాంధ్ర - మల్కాపురం : విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు గణబాబు సమ క్షంలో విశాఖ పశ్చిమ నియోజక వర్గం వైయస్సార్ సిపి యూత్ ప్రెసిడెంట్ గేదెల రమణకు ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా 40వ వార్డు అధ్యక్షులు ఆర్ఆర్ రాజు ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసి పార్టీలో ఆహ్వా నించారు. ఆదివారం గేదెల రమణతో పాటు కంఠం. రెడ్డి అప్పలనాయుడు, పల్లేటి శ్రీవిద్య, భాష, శ్రీను, నాయుడు గణేష్కుమారు మహిళలు, యువత 300 మంది పైబడి పార్టీ కండువా వేసుకున్నారు ఈ సందర్భంగా అందరికీ ఆహ్వానించడ జరిగినది. ఈ కార్యక్రమములో పారిశ్రామిక ప్రాంత తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు పాలిమేర సీతారాం గారు, 63 వార్డ్ వార్డు కార్పొరేటర్ గల్లా.చిన్న గారు పిల్ల అచ్చారావు , 91 వార్డు అధ్యక్షులు నారిపల్లి సత్తిరాజు, గారికి రామ్మోహన్ నాయుడు, మిత్ రెడ్డి శంకర్, పోత బత్తుల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం చేయాలని పాదయాత్ర



విశాలాంధ్ర - సింహాచలం : పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం చేయాలని వేపగుంట జంక్షన్ ముత్యామంభ గుడి దగ్గర నుంచి సింహాచలం తొలి పావంచ వరకు పాదయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం కార్యదర్శి టీవీ కృష్ణం రాజు, విబిఎస్ ప్రతాప్, కెఆర్‌కె ప్రసాద్, బి.శంకర్రావు, వి.హనుమంతరావు, పెద్ద ఎత్తున వేపగుంట యువత మరియు పెద్దలు పాల్గొన్నారు.

రా... కదలి రా సభకు తరలి రావాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజర వుతున్న మాడుగుల నియోజ వర్గంలో కోటపాడు మండలం కొండుపాలెం గ్రామంలో జరుగు రా కదలిరా బహిరంగ సభకు తరలి రావాలని యలమంచిలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మండల టీడీపి కార్యాల యంలో జన సమీకరణకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, మండల పార్టి అధ్యక్షులు జనపరేడ్డి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి లాలం నాగేశ్వరరావు , క్లస్టర్ ఇంఛార్జి మామిడి శివ అప్పారావు, పుర్రే శ్రీను ,తెలుగు యువత అధ్యక్షులు లాలం ప్రసాద్, బండి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పిన్నింటి రాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



విశాలాంధ్ర - ఆనందపురం : మనిషి ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ముఖ్యం అని ఆనందపురం సిఐ టీ.వీ. తిరుపతిరావు తెలిపారు. కీర్తిశేషులు పిన్నింటి రాజు మెమో రియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆనందపురం మండ లంలో బంటుపల్లి వారి పంచాయతీలో ఆదివారం ప్రారంభించారు . ముందుగా ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మానసిక శరీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని మనిషి జీవితంలో వ్యాయామం చాలా అవసరం అని అలాగే ప్రతి మనిషి పుట్టుక వెనక బలమైన కారణం ఉంటుందని పుట్టిన ప్రతి మనిషి తమ దేశానికి పేరు ప్రఖ్యాత తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు. 4 రోజుల పాటు జరిగే క్రికెట్ పోటీల్లో 60 టీములు పాల్గొంటారని ప్రథమ బహుమతి 50, వేలు, ద్వితీయ బహుమతి 25 వేలు రూపాయలు చొప్పున టీములకు అందజేస్తారని ఇంత చక్కని పోటీలు నిర్వహించిన ఎల్వి పాలెం యూత్ కు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎల్వి పాలెం సర్పంచ్ లోడగల రమణ, స్థానిక సర్పంచ్ కోన శ్రీను, జి.సూర్యనారాయణ, బమ్మిడి తారక్, లోడగల సురేష్, దేవర తాతారావు, ఆకుల సురేష్, లోడగలవానిపాలెం యూత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా ఎన్‌ఏడి బ్రాంచ్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 93వ వార్డు ప్రహ్లాదపురం గొల్ల నారాయణ పురంలో మనసు చిన్న పిల్లల ఆశ్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎన్ఏడి బ్రాంచ్ యాజ మాన్యం ఆర్థిక సహాయంతో నెల రోజులకు రేషన్ , వాటర్ ఫిల్టర్ ను జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా మంచి మనసుతో ఆశ్రమానికి ఆర్థిక సహాయాన్ని అందించిన బ్యాంక్ ఆఫ్ బరోడా ఎన్ఏడి బ్రాంచ్ మేనేజర్ ఎమ్.వి. సత్యనారాయణ మూర్తి, యాజమాన్యానికి బెహరా అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎన్ఏడి బ్రాంచ్ మేనేజర్ ఎం.వి. సత్యనారాయణ మూర్తి గారు, దిఅడవివరం కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ డైరెక్టర్ గేదెల మురళీకృష్ణ, మనసు ఆశ్రమం పిల్లలు పాల్గొన్నారు.

మల్లు నాయుడుపాలెంలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ'



విశాలాంధ్ర - పెందుర్తి : సబ్బవరం మండలం మల్లు నాయుడు పాలెంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం మాజీ ఎంపీపీ గండి దేముడు బాబు అధ్యక్షతన ఉత్సాహంగా నిర్వ హిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ చినగదిలి ఎమ్మార్వో గా విధులు నిర్వహించిన సనబాల రమణయ్యపై జరిగిన హత్యను తీవ్రంగా ఖండించారు. ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పవర్ ఉన్న తాసిల్దార్ కు రక్షణ ఇవ్వలేని ప్రభుత్వంలో సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ముద్దాయి ఫ్లైట్ ఎక్కి వెళ్లిపోయాడని పోలీసులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన ఆక్షేపించారు. రాత్రి పది గంటలకి హత్య జరిగితే పోలీసులు మొద్దు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. ఈ హత్యకు కారకులయిన వ్యక్తి ఎవరో తెలియజేయాలని ఎక్కడున్నా ఆయనను తీసుకొచ్చి శిక్షించాలని బండారు డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో అవినీతి రాజ్యమేలుతుందని హత్య రాజకీయాలు పెచ్చుమీరిపోతున్నాయని ఆరోపించారు. జగన్ రెడ్డికి రెండు నెలల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గండి రవికుమార్ తదితరులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

బిజెపి ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి చేసిందేమిటి

పిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్

విశాలాంధ్ర - పాయకరావుపేట : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి ఏం చేసిందని పిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ ప్రశ్నించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి నారాయణ చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీల సంగతి ఏమిటని ప్రశ్నించారు. ప్రత్యేక హెూదా కల్పిస్తామని, పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తామని, వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని, రైల్వే జోన్ హామీలు గుప్పించి ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా విజయవంతమైందని తెలిపారు. పిసిసి అధ్యక్షురాలుగా షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. ఈనెల 9వ తేదీన తునిలో, 10 వ తేదీన చింతపల్లిలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల పర్యటన ఉంటుందని జగతా శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోర్త సింహాచలం, పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు, మద్దూరి సూర్య ప్రకాష్, సుంకర సూర్యావతి పాల్గొన్నారు.

ఘనంగా ఎంవిఆర్ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణంలోని స్థానిక నరసింగ రావుపేట లోని ఎంవిఆర్ స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంవిఆర్ దంప తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి.. దినదినాభివృద్ధి చెందాలంని ఆశీర్వదించారు. అనంతరం ఏంవిఆర్ సతీమణి సూర్యకుమారి, తనయులు రాజేష్, సతీష్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, అభిమానుల కేరింతల నడుమ ఎంవిఆర్ బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హ్యాపీ బర్త్ డే టూ యూ ఎంవిఆర్ అంటూ విచ్చేసిన ప్రముఖులు బోకేలు, పూలమాలలు, సాలువాలతో ఎంవిఆర్‌ను ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం పట్టణంలో భారీ ర్యాలీగా అభిమానులు తరలిరాగా..ఎంవిఆర్ పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఎంవిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్‌లు, వితరణలు, పేదలకు వస్త్ర దానం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వున్న ఎంవిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

3 రోజుల పాటు జరిగిన రగ్బీ పోటీలు ముగింపు

విశాలాంధ్ర - భీమిలి : సన్ స్కూల్ మరియు విశాఖ జిల్లా రగ్బీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు 14 సం.లోపు బాలబాలికలకు జరిగిన 9వ రాష్ట్ర స్థాయి రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీలు-2024లి తేది. 04.02.2023(ఆదివారం)తో ముగిసాయి. ఈ పోటీలలో 13 జిల్లాల నుండి 26 జట్లు పాల్గొన్నగా బాలికల విభాగంలో కర్నూల్ జట్టు మొదటి స్థానం, ప్రకాశం జట్టు 2వ స్థానం, అనంతపూర్ జట్టు 3వ స్థానం మరియు బాలుర విభాగంలో కర్నూల్ జట్టు మొదటి స్థానం, నెల్లూరు జట్టు 2వ స్థానం, ప్రకాశం జట్టు 3వ స్థానంను కైవసం చేసుకున్నాయి. ఈ ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్. జాన్ మనోహర్, సన్ స్కూల్ కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస రావు రగ్బీ ఫెడరేషన్ అబ్జర్వ్ నోయెల్ మాథ్యూ శ్యామ్, రాష్ట్ర రగ్బీ సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు గారు, జిల్లా రగ్బీ సంఘం అధ్యక్షులు లలిత్ కుమార్ , రగ్బీ సంఘం సెక్రటరీ. కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు సన్ స్కూల్ అధినేత శ్రీ. కైతపల్లి శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ఆహూతులు మరియు క్రీడాకారుల మధ్య క్రీడోత్సవం ఘనంగా ముగిసింది.

పదో తరగతి పలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో తీర్చిదిద్దడమే లక్ష్యం

బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రాజేశ్వరి

విశాలాంధ్ర - నర్సీపట్నం : పదో తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కే. రాజేశ్వరి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ (మెయిన్) లో ఆదివారం నర్సీపట్నం డివిజన్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి వసతి గృహ విద్యార్థుల ప్రేరణ తరగతుల కార్యక్రమం జరిగింది. కార్యక్రమం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సాధిద్దాం వంద శాతం అనే లక్ష్యంతో విద్యార్థులకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఆమె తెలిపారు. గతంలో కరోనా ప్రభావంతో వెనుకబడినప్పటికీ ఉత్తీర్ణత శాతములో వెనుకబడినప్పటికీ ప్రస్తుతం పరిస్థితులు చెక్కబడ్డాయని విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేసుకుంటూ రాణిస్తున్నామని, ఉత్తీర్ణత శాతం వంద శాతమే లక్ష్యంగా వసతి గృహ వార్డెన్లు, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. జిల్లాలో 39 ప్రీ మెట్రిక్ హాస్టల్ లో ఉన్నాయని వాటిలో 637 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరిలో 184 మంది విద్యార్థులు సీ గ్రేడ్‌లో ఉన్నారని, వారిని ఏ,బి గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించే విధంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులను ఇంప్రూవ్ చేసే విధంగానే చర్యలు తీసుకుంటున్నట్టు ఆమె తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ పదవ తరగతిలో ఉత్తీర్ణత వంద శాతం లక్ష్యంగా తామంతా పని చేస్తున్నామన్నారు. సమావేశంలో బీసీ వెల్ఫేర్ ఏబిసి డబ్ల్యూఓలు, వసతి గృహ వార్డెన్లు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం... అంగన్వాడీల పోరాటం

విశాలాంధ్ర - రంపచోడవరం : అంగన్వాడి వీరోచిత పోరాటం స్ఫూరి నియ్యమని సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకట్ అన్నారు అంగన్వాడీలు 42 రోజులు పాటు సమ్మె వివిధ రూపాల్లో ఆందోళన చేసిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి వారి సమస్యలు పరిష్కారానికి హామీ ఇచ్చిన నేపథ్యంలో ఆదివారం ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అను బంధం రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నిర్మల అధ్యక్షన విజయోత్సవ సభ రంపచోడవరంలో నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైనటువంటి డిమాండ్లు సాధనకై తమ ప్రాణాలను పణంగా పెట్టారని రాష్ట్రంలో ఎన్నడు కని విని ఎరగని రీతిలో అంగన్వాడీలు చేసిన ఉద్యమం రాష్ట్ర ప్రభుత్వానికి ఒక హెచ్చరిక అయిందన్నారు అంగనవాడీల ఐక్య పోరాటం విజయమని ఐక్యంగా పోరాడితే ఏ సమస్యనైనా సాధించుకోవచ్చని నిరూపించారని తెలిపారు అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి నిర్మల జిల్లా అధ్యక్షులు ఎం వాణిశ్రీ మాట్లాడుతూ ఐక్యంగా కదిలిన అంగన్వాడీలకు ఉద్యమ అభినందనలు తెలిపారు అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కె రామలక్ష్మి రాణి తదితరులు మాట్లాడుతూ ఇంతటి గొప్ప విజయాన్ని సాధించిన అంగన్వాడీలకు ఉద్యమ అభినందనలు తెలిపారు అంగన్వాడీలు కార్మిక సంఘాల పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేశారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు, కె.శాంతి రాజు మండలాల అంగన్వాడి యూనియన్ నాయకులు చిన్ని కుమారి వెంకటలక్ష్మి లక్ష్మీ పెద్దసంఖ్యలో అంగన్వాడీ లు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన కార్మిక బస్సుయాత్ర

టిఎన్‌టియూ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ

విశాలాంధ్ర - పీఎంపాలేం : శ్రీకాకుళం నుండి చిత్తూరు జిల్లా కుప్పం వరకు చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్ర విజయవంతంగా 3347 కిలోమీటర్ల జరిగిన కార్మిక చైతన్య బస్సు యాత్ర ఆదివారం ముగిసిందని ఈ యాత్ర కు రాష్ట్ర టిఎన్ టియూసీ అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు నాయకత్వంలో ప్రారంభమైందని టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్గనైజేడ్ అన్ ఆర్గనైజేషన్ సెక్టార్ కార్మికుల సమస్యల పైన ప్రతి జిల్లాలోనూ ప్రతి నియోజకవర్గంలో ఈ యాత్ర సాగిందన్నారు. టెక్కలి నియోజకవర్గంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు, పార్లమెంట్ సభ్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సమయంలో ప్రతి ఉద్యోగిని, ప్రతి కార్మికుడిని, ప్రతి నిరుద్యోగుడిని కలిసి మాట్లాడిన సందర్భంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగు లందరినీ పెర్మనెంట్ చేస్తానని హామీ ఇచ్చా రన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుప్పం నియోజక వర్గం ఇన్చార్జి పి.సి మునిరత్నం నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్1 ఇన్చార్జి కోగంటి లెనిన్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జోన్ 2 ఇన్చార్జి సబ్బతి పణీశ్వర రావు, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ ఫోర్ ఇంచార్జ్ అబ్బూరి సింధుజ, రాష్ట్ర అమాలి నాయకులు లింగంపల్లి మోహన్ రావు, రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి జోన్ 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్ , అశోక్ కుమార్, జోన్5 ఇంచార్జ్ రాష్ట్ర టిఎన్టిఈసి ఉపాధ్యక్షులు అంబురి మల్లికార్జున రావు, టిఎన్టియుసి రాష్ట్ర ట్రెజరర్ ఆకుల సూర్య ప్రకాష్ పాల్గొన్నారని విజయవంతంగా ఈ యాత్ర ముగిసిందని అందుకు కార్మికులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

నాటు సారాను అరికట్టండి..కుటుంబాలను రక్షించండి

విశాలాంధ్ర - చింతపల్లి : తమ గ్రామంలో నాటు సారా తయారీ, క్రయ విక్రయాలను అరికట్టి మా గిరిజన కుటుంబాలను రక్షించండి అంటూ పిసిరి మామిడి గ్రామస్తులు శనివారం ఆందోళన బాట పట్టారు. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం గ్రామంలో 62 కుటుంబాలు ఉన్నాయని గడచిన కొన్నేళ్ళుగా ఈ గ్రామంలో నాటు సారా తయారీ కారణంగా సారా సేవించిన అనేకమంది మృత్యువాత పడటంతో ఆయా కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మహిళలు వితంతువులుగా పిల్లలు అనాథలుగా మిగిలారని ఆరోపించారు. తమ గ్రామంలో నాటు సారా బట్టీలను నిర్వహిస్తున్న వారిపై ఎక్సైజ్ శాఖ ఇటువంటి చర్యలు చేపట్టకపోవడంతో గ్రామంలో నాటు సారా ఏరులై పారుతుందన్నారు. తమ కుటుంబాల యజమానులు నాటు సారాకు బానిసలై మృత్యువాత పడటంతో కుటుంబ పోషణ భారం నిరుపేదలు, నిరక్షరాస్యులయిన మహిళలపై పడుతుందన్నారు. కూలి పనిచేసి పిల్లలను చదివించుకోలేక పోవడంతో ఆ పిల్లలు అనాథలుగా మారుతున్నారన్నారు. నాటు సారా తయారు చేసే వారిని ప్రశ్నిస్తే, ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో నాటు సారా సేవించి ఇప్పటివరకు సుమారు ఆరుగురు మృత్యువాత పడ్డారని, నేడు ఆ కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో, దీనావస్థలో జీవితం గడపవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. తమ గ్రామంలో నాటు సారా అరికట్టకపోతే చాలామంది ఈ విధంగానే మృత్యువాత పడే అవకాశాలు ఉన్నాయని, మహిళలు పిల్లలు అనాథలుగా మారిపోయే ప్రమాదం లేకపోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తమ గ్రామంలో నాటు సారా తయారీ, క్రయవిక్రయాలను నిరోధించాలని గ్రామస్తులు అభ్యర్థి స్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాంగి అప్పారావు, పాంగి లక్ష్మి,, సీత, సుబ్బారావు, గెమ్మేల కేశవరావు, సన్యాసిరావు, కిల్లో రాజేశ్వరి, మర్రి బంగారమ్మ, గౌరి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ సిఫార్సులతో వేధిస్తున్నారు : బుద్ధ సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : తమ ఎదుగుదలను చూడలేక కొంతమంది పనికొట్టుకుని, రాజకీయ సిఫార్సులతో కావాలనే మాపై కక్ష సాధిస్తూ నల్ల మారెమ్మ తల్లి ఆలయం పేరు చెప్పి మా స్థలంలోకి చొరబడి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బుద్ధ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పిసినికాడ పంచాయతీ పరిధిలో బి ఆర్ టి కాలనీ సర్వేనెంబర్ 21/1 లో నల మారమ్మ ఆలయం ఉందని ఆ స్థలం కూడా మాదేనని 2004,2008 లలో కోర్టుకు వెళ్ళగా 2015 లో కోర్టు మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. అయినప్పటికీ అమ్మవారి ఆలయాన్ని యధావిధిగానే కొనసాగిస్తున్నామని తెలిపారు. అయితే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి మేము నిర్మాణాలు చేపట్టామని మొల్లేటి శివాజీ, పెద్ది శెట్టి రమేష్, ఆదారి సత్తిబాబు, బుద్ద నాగేశ్వరరావు లు ఆరోపిస్తూ తమను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సైతం రాజకీయ సిఫార్సులకు లోబడి తలా తోకాలేని నివేదికలతో ప్రస్తుతం ఉన్న తమ షాపులను తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. 2015లో కోర్టు ఇచ్చిన తీర్పుతో పైన పేర్కొన్న నలుగురు వ్యక్తులపై ఎఫ్ఐ ఆర్ సైతము నమోదయిందని తెలిపారు. కోర్టు ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నప్పటికీ ఈ అక్రమార్కులు అమ్మవారి గుడి వెనక గల మా స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఇదే విషయాన్ని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన, పోలీసులు వచ్చి పనులు ఆపమని చెప్పిన అవేవీ పట్టించు కోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని వాపోయారు. అక్రమార్కులకు వంత పాడుతూ తప్పుడు తడక నివేదికలతో అధికారులు మా షాపుల్లే కూల్చివేయాలని ఆదేశాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రాజకీయ సిఫార్సు నుంచి బయటకు వచ్చి నిజానిజాలను తెలుసుకొని తమకు న్యాయం చేయాలని బుద్ధ ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిసినికాడ ఉప సర్పంచ్ బెజవాడ చంద్రకళ, బెజవాడ మస్తాన్, మల్ల భవాని, కర్రి సత్య నారాయణ, బుద్ధ మోహన్, రాము, శివ, పండు, మహేష్ గార్లతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

భీమిలి క్రాస్ రోడ్ వద్ద

7 బంగారం బిస్కెట్లు పట్టివేత

ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఆనందపురం : విశాఖపోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నాగేంద్రుడు, స్పెషల్ బ్రాంచ్ ఆదేశాలు మేరకు, శనివారం విశాఖపట్నం సిటీ, పరిధి ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధి లో భీమిలి క్రాస్ రోడ్ వద్ద ఉన్న చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా బంగారం ను రవాణా చేస్తున్నారని రాబడిన సమాచారం మేరకు, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ త్రినాధ రావు, టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో మల్లేశ్వర రావు, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, టాస్క్ ఫోర్స్, సిబ్బంది కలిసి సదరు చెక్ పోస్ట్ వద్ద రైడ్ చేసి మహారాష్ట్రకు చెందిన దీపక్ విటల్ ,(24), అక్షయ్ అప్ షో సవత్ (20)ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 815 గ్రాములు 7బంగారు బిస్కెట్లు, 2000 రూపాయలు నగదు, బ్రాస్లెట్ 1, 2 సెల్ ఫోన్లు స్వాధీనపరచుకుని ఆనందపురం పోలీస్ స్టేషన్ అప్పగించారు. సీఐ తిరుపతిరావు తెలిపిన వివరాలు ప్రకారం నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని తెలిపారు.

బీజేపీని ఓడిస్తేనే రాజ్యాంగానికి రక్షణ

ఆర్పీఐ (అంబేద్కర్) జాతీయ ప్రధాన కార్యదర్శి డా.మోహన్ లాల్ పాటిల్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రాజ్యాంగానికి వ్యతిరేకంగా మనువాదాన్ని అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్పీఐ-అంబేద్కర్) ప్రధాన కార్యదర్శి మోహన్ లాల్ పాటిల్ (న్యూఢిల్లీ)పిలుపునిచ్చారు. నగరంలోని బుల్లయ్య కాలేజీ దరి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ లో ఆదివారం ఆర్పీఐ (అంబేద్కర్)ఉత్తరాంధ్ర జిల్లాల సదస్సును నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ ,బుద్ధుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కుట్ర రాజకీయాలకు పాల్పడుతుందని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి పాలన సాగిస్తుందని దుయ్యబట్టారు. బిజెపిని ఓడించడానికి కలిసివచ్చే అన్ని పార్టీలతో కలిసి పని చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో టిడిపి, వైసీపీలు బీజేపీకి అనుకూలంగా ఉంటే వాటిని వ్యతిరేకిస్తామని తెలిపారు. ఆర్పీఐ మార్పు కోసం, సామాజిక అసమానతలు తొలగింపు కోసం అంబేద్కర్ స్థాపించిన పార్టీఅని, రాజ్యాధికారం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. 30 రాష్ట్రాల్లో పార్టీ పనిచేస్తుందని పలు స్థానాల నుండి పోటీ చేయబోతుందని ఉత్సాహవంతులైన వారు పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాతీయ ఉపాధ్యక్షుడు బొడ్డు కళ్యాణరావు మాట్లాడుతూ మెజారిటీగా ఉన్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీలను మైనార్టీలుగా ఉన్న ఆధిపత్య కులాలు పాలించడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. దళిత, బహుజనులు పాలకులుగా మారిన నాడే నిజమైన మార్పు సాధ్యమని అంబేద్కర్ మనకు మార్గ నిర్దేశం చేశారన్నారు. ఇంకా కార్యక్రమంలో ఏయూ ప్రొఫెసర్ పి.డి .సత్యపాల్, డాక్టర్ మాటూరి శ్రీనివాస్, జే.వీ ప్రభాకర్, గార సత్యనారాయణ, ఆర్.పి.ఐ నాయకులు అంజయ్య దేవిడ్ రాజ్,పిట్ట వరప్రసాద్, గౌతం బాబు,గణపతి ,పలు సంఘాల నాయకులు కుమార్,చిట్టి రాజు, వై హరిబాబు, పతివాడ రాంబాబు, కొప్పుల వెంకట్రావు, న్యాయవాది పీ.వీ. గిరిధర్, రాజన్న సరస్వతి తదితరులు పాల్గొని ప్రసంగించారు . ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. జన చైతన్యమండలి చైతన్య గీతాలు సభికులను ఆకట్టుకున్నాయి.

రోడ్డు పనులు ప్రారంభించిన ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి గ్రామంలో రామాలయం వెనుక రోడ్డు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అధికారులతో మాట్లాడి నిర్మాణంలో లోపాలు లేకుండా పటిష్టంగా పనులు చేపట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెటింగ్ డైరెక్టర్ అయిత యెర్రయ్య,సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్, దువ్వి అప్పారావు, యల్లపు పరదేశి నాయుడు, బొట్ట రాజేష్ కుమార్, అయిత శివ, టైల్స్ రాజు, తదితరులు పాల్గొన్నారు

అంతర్జాతీయ కరాటే పోటీల్లో ఎన్టీపీసీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పరవాద : అంతర్జాతీయ కరాటే పోటీల్లో ఎన్టీపీసీ దీపాంజలి నగర్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు పథకాలు సాధించారు. విశాఖపట్నం రాజీవ్ గాంధీ ఇండోర్ పోర్ట్ స్టేడియంలో ఈనెల 3,4 తేదీలలో జరిగిన ఏడవ అంతర్జాతీయ కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు దీపాంజలి నగర్ నుండి ఐదుగురు విద్యార్థులు రెండు విభాగాలలో పాల్గొన్నారు. ఇందులో సమీక్షా సాహూ ఒక బంగారు పతకం, ఒక వెండి పతకం సాధించగా, టి.భవ్య శ్రీ ఒక వెండి పతకం, ఒక రాగి పథకం, టి.సుమశ్రీ రెండు రాగి పథకాలు, అశ్విన్ అనీష్ రెండు రాగి పథకాలు, ఎస్.సాయి నారాయణ ఒక రాగి పథకం సాధించారు. ఈ పోటీలలో రెఫరీలు, జడ్జిలుగా గొర్లి పుష్పారావు, గొర్లి వంశీ, ఎం.తులసిరావు వ్యవహరించారు. విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

అప్సా ఆధ్వర్యంలో విహారయాత్ర

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ఈరోజు విశాఖ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్సా) ఆధ్వ ర్యంలో మధురవాడ శిల్పా రామంలో పిక్నిక్ ఏర్పాటు చేయడమైనది. పాఠశాల నిర్వహణలో నిరంతరం తల మునకలై ఉన్న కరెస్పాండెంట్స్‌కు సేదతీరుటకు ఇలాంటి విహారయాత్రలు ప్రతీ సంవత్సరం ఏర్పాటు చేస్తున్నట్లు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస. భాస్కర రావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రైవేటు పాఠశాలల పలు అంశాలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ చేశారు. కరెస్పాడెంట్స్ అంతా ఆటపాటలతో సరదాగా కాలక్షేపం చేసారు. అనంతరం సభ్యులకు నూతన డైరీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, ప్ర.కార్యదర్శి పి.భాస్కర రావు, కోశాధికారి శ్రీనివాస్, గాజువాక సభ్యులు గిరీష్ శ్రీనివాస్, మురళి, వాసుదేవరావు, జగ్గారావు, పరశురాం తదిరులు మరియు సిటీ సభ్యులు అందరూ సుమారు 120 మంది సభ్యులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - రంపచోడవరం : రంపచోడవరం శివారు భూపతిపాలెం ప్రాజెక్టు రిజర్వాయర్ నీటిలో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం ఆదివారం ఉదయం కనిపించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మృతదేహం యొక్క మొఖం గుర్తుపట్టలేనంతగా ఉండి ఆమె ఎడమ చేతికి వాచి కుడి చేతికి గాజులు మరియు ఉంగరం ఉన్నాయి. మృతురాలిని ఎవరైనా గుర్తుపట్టిన ఎడల సదరు సమాచారాన్ని రంపచోడవరం పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సిఐ వాసా వెంకటేశ్వరరావు అన్నారు. పర్యాటక ప్రదేశం కావటం రోజూ వందలాది మంది వచ్చి పోతుండటం సరైన నిఘా పెట్టాలని పలువురు సూచిస్తున్నారు.

ముస్లిం స్మశానవాటికకు రక్షణ కల్పించండి

ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు గొల్లగుంట గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ మండలం రావాడ పంచా యతీ పరిది గొల్లగుంట గ్రామానికి చెందిన ముస్లిం స్మశాన వాటిక రక్షణ కొరకు ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామ స్తులు ఎమ్మెల్యేను కోరారు. ఈ మేరకు ఆదివారం పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ని కలిసి వినతి పత్రం అందజేసారు. గొల్లగుంట స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని, స్మశాన వాటిక ఆక్రమణకు గురికాకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామస్తులు కోరారు. స్మశాన వాటిక స్థలం అచ్యుతాపురం మండలం నడింపల్లి రెవిన్యూకు చెందినదిగా చెప్పగా, సంబంధిత ఎమ్మెల్యే కన్నబాబు రాజుతో మాట్లాడుతానన్నారు. తర్వాత సర్వే జరిపించి స్మశాన వాటిక చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కరెంట్ షాక్‌తో వసతిగృహ విద్యార్థి మృతి

విశాలాంధ్ర - గొలుగొండ : వార్డెన్ అప్పారావు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటారంటున్న విద్యార్థులు ఆరోపణ నర్సీపట్నం గొలుగొండ మండలం, జోగంపేట ఎస్ సి హాస్టల్ లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యుత్ షాక్‌తో మృతి. బట్టలు ఆరవేసేందుకు డాబామీదకు వెళ్లి షాక్ కు గురైన వైనంమృతి చెందిన విద్యార్థి గొలుగొండ మండలం, బుడ్డడపాడు గ్రామానికి చెందిన తూపిరి బాలరాజు కుమారుడు దావీదు రాజుకేసు నమోదు మృత దేహం నర్సీపట్నం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

బాలల హక్కుల పరిరక్షణకై విశాఖలో ప్రాంతీయ సదస్సు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : బాలల హక్కుల పరిరక్షణకై ఈ నెల ఆరో తేదీన విశాఖ నగరంలోని రాయల్ ఫోర్ట్ హెటల్‌లో విశాఖ పట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, మన్యం,శ్రీకాకుళం జిల్లాల స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగాలు, కార్మిక శాఖ, విద్యా శాఖ,పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ, బి.సి.వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, బాలలతో కలసి పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసిఆర్)చైర్ పర్సన్ కేసలి అప్పారావు, కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు.ఆదివారం ఎంవిపి కోలనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ వారి సమన్వయంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో బాలల హక్కుల రక్షణ, ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు అమలులో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లు పైన ఈ సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. గత 18 నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అన్ని జిల్లాల్లో జరిపిన క్షేత్ర స్థాయి పర్యటనలు, సమీక్షలు,తనిఖీలు, పరిశీలించిన విషయాలు, లోపాలను అధిగమించాల్సిన చర్యలను కూలంకషంగా చర్చించనున్నామని అన్నారు. ఈ సదస్సుకు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జె.రాజేంద్ర ప్రసాద్ కూడా హాజరవుతున్నట్లు తెలిపారు.

వైజాగ్‌లో టెస్టు మ్యాచ్‌కు ఆదరణ భేష్ : బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ

విశాలాంధ్ర - పీఎం పాలెం : టెస్టు మ్యాచ్ కోసం వైజాగ్‌లో వచ్చినంత మంది ప్రేక్షకులను దేశంలో ఎక్కడా చూడలేదని బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ అన్నారు. వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏవీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌ను ప్రత్యక్షంగా తిలకించేందుకు ఆదివారం ఆయన స్టేడియాన్ని సందర్శించారు. అంతకు ముందు స్టేడియంలో బీసీసీఐ జెండాను రోజర్ బిన్నీ, ఏసీఏ జెండాను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం రోజర్ బిన్నీ మాట్లాడుతూ వైజాగ్‌లో మ్యాచ్‌ను చూసేందుకు హాజరైన ప్రేక్షకులను చూసి వన్డే, టీ 20 మ్యాచ్‌లను తలపించే విధంగా ఉందని పేర్కొన్నారు. టెస్టు మ్యాచ్‌ల పట్ల ఆదరణ కరువవుతున్న ఈ రోజుల్లో వైజాగ్‌లో ఆశేష ప్రేక్షకులను చూసి ముున్ముందు టెస్టు మ్యాచ్‌లకు పూర్వ వైభవం రాబో తోందని అన్నారు. భవిష్యత్తులో టెస్టు మ్యాచ్‌లు ప్రజల ఆదరణ, అభిమానాన్ని చూరగొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ భావం కల్గించేలా వైజాగ్‌లో నిర్వహించిన టెస్టు మ్యాచే చక్కటి ఉదాహరణ అని వెల్లడించారు.మ్యాచ్‌ను తిలకించేటప్పుడు ఆయన క్రీడా అభిమానులను ఉత్తేజ పరిచారు. మ్యాచ్ నిర్వహణ కోసం ఏసీఏ చేసిన ఏర్పాట్లు, పలు కార్యక్రమాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ వి. చాముండేశ్వరి నాథ్, ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ మెంబర్ జితేంద్రనాథ్ శర్మ, ఏసీఏ సీఈఓ డా. ఎం.వి. శివారెడ్డి పాల్గొన్నారు.

40వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 40వ వార్డు పరిధి షిప్ యార్డ్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం షిప్ యార్డ్ కాలనీ, ఎకేసీ కాలనీలలో సుమారు 76 లక్షల రూపాయిల ప్రభుత్వ ప్రత్యేక నిధులతో నిర్మించబోతున్న అభివృద్ధి పనులకు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఆదారి ఆనందకుమార్ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టామని మిగిలి ఉన్న అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పనిచేస్తున్న వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అభివృద్ధికి చిరునామాగా పశ్చిమ నియోజకవర్గం మారిందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి వాటి నిర్మాణాలు కూడా పూర్తీ చేసి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టనున్నామని ఆయన వెల్లడించారు. వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, షిప్యార్డ్ ఆధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు

విశాలాంధ్ర - నర్సీపట్నం : బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు డివిజన్ ప్రేరణ శిక్షణ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ (మెయిన్)లో ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కె.రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలన్నారు. బీసీ వెల్ఫేర్ లో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాస్తు గృహ వార్డెన్లు విద్యార్థుల పనితీరును ప్రతిక్షణం గమనించాలన్నారు. ఈ ఏడాది ఉత్తీర్ణత వంద శాతం లక్ష్యంగా వసతి గృహ వార్డెన్లు, ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. పరీక్షల దగ్గర పడుతున్న కొద్ది విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని ప్రతి సబ్జెక్టులోనూ మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ ప్రేరణ తరగతులు విద్యార్థులకు ఒక వరం లాంటిదని ఆమె అభిప్రాయపడ్డారు. పరీక్షలకు సన్నద్ధంలో ఎటువంటి సందేహాల ఉన్న ఉపాధ్యాయులును, వార్డెన్ ను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఏబిసి డబ్ల్యూఓలు, డివిజన్‌లో వార్డెన్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర - పరవాడ : మండలంలో రూ.3.03 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ ఆదివారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. తానాంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ 67.54 లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంచగా, పరవాడలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.35లక్షలతో నిర్మించిన సచివాలయంను, వెన్నలపాలెంలో సింహాద్రి కళ్యాణమండపం వద్ద పంచాయతీ నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్, ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులు రూ.18లక్షలతో నిర్మించిన వంట సాల గదిని, ఎన్ఆర్ఈజీఎస్, హెల్త్ నిధులు రూ. 20.80లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ను ప్రారంచారు. అలాగే కలపాక పంచా యతీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.35 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, నాయుడు పాలెంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, ఎన్ఆర్ ఈజీఎస్,హెల్త్ నిధులు రూ.20.80లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించగా, రావాడలో ఎన్టీపీసీ నిధులు రూ.16.25 లక్షలతో చేపట్టనున్న కొనప్ప ట్యాంక్ ఆధునీకరణకు శంకుస్థాపన చేసారు. గొల్లగుంటలో జలజీవన్ మిషన్ నిధులు రూ.10లక్షలతో చేపట్టిన ఇంటింటి కుళాయి పథకానికి, ఎన్పీసీఐఎల్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన నూతన తరగతి గదికి, ఎన్టీఆర్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన మంచినీటి పథకానికి, మోటూరువాని పాలెంలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.14 లక్షలతో చేపట్టిన ఇంటింటి కుళాయిలకు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.11.50 లక్షలతో చేపట్టిన మంచినీటి పథకానికి ప్రారంభోత్సవాలు చేసారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైల శ్రీనివాసరావు, ఎంపీడీవో కీర్తి స్పందన, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మనస్తాపంతో గుండెపోటు ... వ్యక్తి మృతి



విశాలాంధ్ర - సింహాచలం : సింహాచలం బీఆర్టీఎస్ కారిడార్ నిర్మాణంలో భాగంగా రహదారి విస్తరణలో ఆస్తిని కోల్పోయిన అడివివరం గ్రామానికి చెందిన బాధితుడు మనస్తాపంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతుడి కుమారుడు బూడి సతీశ్ తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు బూడి అప్పారావు (89)కు ప్రధాన రహదారి పక్కనే దుకాణ సముదాయం ఉంది. రహదారి విస్తరణలో భాగంగా వాటిని జీవీఎంసీ అధికారులు తొలగించారు. ఈ మేరకు నష్టపరిహారం, టీడీఆర్ ధ్రువపత్రాలు అందజేస్తామని తెలిపారు. నిర్మాణాలు కూల్చి వేసి నెలలు గడీచినా ఇప్పటికీ నష్టపరిహారం చెక్కు అందజేయలేదు. అధికారులను ప్రశ్నిస్తే టీడీఆర్‌తో కలిపి చెక్కు కూడా ఇస్తామని తెలిపారు. శుక్రవారం సాయంత్రం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ టీడీఆర్ ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన అప్పారావుకు టీడీఆర్ మాత్రమే జారీ చేశారు. చెక్కు గురించి అడిగితే తమకు తెలియదని చెప్పడంతో ఆయన తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమావేశం నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత ఆవేదనగా ఉండిపోయారు. ఆహారం తీసుకోవాలని కుటుంబస అడిగినా వద్దని నిద్ర పోయారు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో గుండెనొప్పితో అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. నష్టపరిహారం విషయంలో తీవ్ర మనస్తాపానికి గురికావడంతో తన తండ్రి మృతి చెందారని సతీశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తులు కోల్పోయి, తండ్రిని దూరం చేసుకున్నామని కన్నీరు పెట్టుకున్నారు.

టికెట్ల కోసం ఆశావాహులు ప్రయత్నాలు ప్రారంభం

టిడిపికి పెరుగుతున్న అభ్యర్థులు

విశాలాంధ్ర - రంపచోడవరం : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రధాన రాజకీయ పార్టీల్లో టిక్కెట్లు ఆశిస్తున్నా ఆశావహులలో హడావిడి మొదలైంది. రంపచోడవరం నియోజకవర్గం లో అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే నాగూలాపల్లి ధనలక్ష్మీకి వెన్నుదన్నుగా ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబుకు సిఎం జగన్ తో తత్సంబంధాలు బాగుండటంతో ధనలక్ష్మీకి మరో ఛాన్స్ వచ్చే అవకాశం ఉండగా తెలుగుదేశం పార్టీలో ఆశావాహులు రోజు రోజుకు పెరగటం గమనార్హం.తెలుగుదేశం పార్టీలో నియోజక ఇంచార్జ్ గా పార్టీ కి పూర్వ వైభవం తెచ్చేలా కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మరొక్క అవకాశం కోసం ఎదురుచూస్తుండగా మాజీ టిడిపి ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వర రావు తన కుమారుడు రత్తి రెడ్డి కి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.అదేవిధంగా దేవీపట్నం మండలం ఇందుకూరు పేట కు చెందిన కారం పోశమ్మ పార్టీ అధినేత చంద్రబాబు ను గతంలో కలసి తన అభ్యర్థిత్వాన్ని ఒక అవకాశం ఇవ్వాలని కోరగా రెండు రోజుల క్రితం గంగవరం మండలం మాజీ ఎంపిపి తీగల ప్రభ పార్టీ అధినేత చంద్రబాబు ను అమరావతి కార్యాలయం లో కలసి టికెట్ ఇవ్వాలని కోరారు.అంతేకాక వై రామవరం మండలం నుంచి సంఘం శ్రీకాంత్ ఎప్పటి నుంచో టికెట్ కోసం ప్రయత్నిస్తూ తనకంటూ గ్రూప్ ను ఏర్పాటు చేసుకున్నాడు. మరి పార్టీ ఆదినాయకత్వం ఎవ్వరికి మొగ్గు చూపుతుందో వేసి చూడాలి.

రైల్వే జోన్ తీసుకు రావడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం

జనసేన ఉత్తరాంధ్ర సమన్వయకర్త నాగలక్ష్మి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పోలవరం పూర్తి చేయడంలో, రైల్వే జోన్ విశాఖకు తీసుకు రావడంలో వైసిపి ప్రభుత్వం విఫలం అయిందని జనసేన ఉత్తరాంధ్ర సమన్వయకర్త నాగలక్ష్మి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం నగరంలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృధి మొదటి మెట్టు, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ వస్తేనే ఉంటుందని తెలిపారు. రైల్వే జోన్ వస్తే ఉత్తరాంధ్రలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు రవాణా మరింత సులువు అవ్వడమే కాకుండా, మన ప్రాంత రైల్వే నిర్ణయాలు మనమే తీసుకొవచ్చన్నారు. ఏటా 4 వేల కోట్లు ఒక్క కార్గోతో ఆదాయం ఈస్తున్న ప్రాంతం విశాఖ అని, అటువంటి విశాఖ పేరు పెట్టిన రైల్ విశాఖలో లేదన్నారు. ఒకప్పుడు ఇక్కడ నుంచి బయలు దేరే రైలు ఇప్పుడు భువనేశ్వర్ నుంచి వస్తునాయని, ఫలితంగా ఈ ప్రాంత వాసులకు రిజర్వేషన్ టిక్కెట్లు దొరకడం లేదన్నారు. కనీసం ఇంటర్ కనెక్ట్ ప్యాసింజర్ రైళ్లను కూడా ఏర్పాటు చేయలేదన్నారు. వీటి అన్నింటికీ ఒకటే పరిష్కారం రైల్వే జోన్ ప్రక్రియ మొదలు కావడం అని స్పష్టం చేశారు. తనకు ఎంపిలు ఇస్తే భూగోళం తిప్పేస్తా అన్న సీఎం జగన్ మోహన్ రెడ్డి, 31 మంది రాజ్యసభ లోక్ సభ ఎంపిలను ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. కనీసం రైల్వే జోన్ కార్యాలయం కోసం 53 ఏకరాల స్థలం అడిగితే ఇవ్వలేదని రైల్వే మంత్రి స్వయంగా చెప్పారని, దీనికి ఏమంటారని నిలదీశారు. రుషికొండ ప్యాలస్ కి స్థలం, ప్రతి జిల్లాలో వైసీపి పార్టీ కట్టుకోవడానికి స్థలాలు ఉంటాయని, రైల్వే జోన్ కోసం ఇవ్వడానికి స్థలం లేదా అని ప్రశ్నించారు. కనీసం ఒక్క సారైనా ఢిల్లీ వెళ్లి నప్పుడు తమ్ముడు అవినాష్ బెయిల్ కోసం కాకుండా రైల్వే జోన్ కోసమో, స్పెషల్ స్టేటస్ కోసమో అడగావా జగన్ మోహన్ రెడ్డి అని నిలదీశారు. పార్లమెంట్ సమావేశాల్లో వైసీపి మంత్రులు నోరు మెదుపుతున్నారా అని ప్రశ్నించారు. ఎంత సేపు అప్పులు తేవడం, ప్రభుత్వ ఆస్తులు అమ్మడం తప్ప జగన్మోహన్ రెడ్డికి ఏమి తెలుసు అన్నారు. రైల్వే జోన్ విభజన హామీ కేంద్రం నేరవెరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్తలు కిరణ్ ప్రసాద్, త్రివేణి, రూపదేవి పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బ్రాహ్మణులకు టికెట్ ఇవ్వకుంటే ఓడిస్తాం

విప్రోత్సవ వేదికగా రాజకీయ పార్టీలకు బ్రాహ్మణుల హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : చట్టసభల్లో బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యం దక్కాలని , రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బ్రాహ్మణులకు టికెట్ ఇవ్వని పార్టీలను ఓడించాలని బ్రాహ్మణా సంఘాల నాయకులూ పిలుపునిచ్చారు. ఆదివారం విశాఖనగరం లోని బ్రాహ్మణా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యవం లో బ్రాహ్మణుల ఆదిక్యత కోసం విప్రోత్సవం సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిపురం ద్రోణంరాజు కూడలి నుంచి శోభాయాత్రగా పివి నర్సింహారావు కూడలి వరకూ వెళ్లి ఆయనకు నివాళి అర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా సభ వేదిక గురజాడ కళాక్షేత్రం కు చేరుకున్నారు. ఈ సందర్భంగా విప్రోత్సవ కమిటీ కన్వీనర్ పివి నారాయణ, వివిధ బ్రాహ్మణా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బ్రాహ్మణులూ విశాఖ జనాభా లో 10 శాతం మంది బ్రాహ్మణులూ ఉన్నారని, నగరం అన్ని పరిధిల్లో విస్తరించి ఉన్న బ్రాహ్మణులకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇచ్చి తీరాలని డిమాండ్ చేసారు. ఎన్నికల్లో బ్రాహ్మణులకు టికెట్లు ఇవ్వని రాజకీయ పార్టీలను ఓడించాలని ఖరాఖండిగా తేల్చి చెప్పాయి. మెం ఏ రాజకీయ పార్టీకి అనుకూలం కాదని, అలాగే వ్యతిరేకం కాదని ప్రకటించాయి.గత కొన్నేళ్లుగా చట్ట సభల్లో పార్టీలు బ్రాహ్మణులకు టికెట్లు ఇవ్వలేదని, ఈ పర్యాయం ఏ ఒక్క పార్టీ కూడా బ్రాహ్మణులను పరిగణన లోకి తీసుకోలేదని మండిపడ్డారు. ఈ సభ కోసం కేవలం విశాఖ నగరం నుంచే కాకా, వివిధ జిల్లాల నుంచి, రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ప్రతినిధులు పాల్గొన్నారు. రాజ్య సభ సభ్యులు జి వి ఎల్ నరసింహా రావు, వైసీపీ యువ నేత ద్రోణంరాజు శ్రీవాత్సవ్ , మహిళా ప్రతినిధి సుహాసిని ఆనంద్, నిర్వాహక కమిటీ ప్రతినిధులు కార్యనిర్వాహక చైర్మన్ కావూరు చరణ్ కుమార్, ఉద్యోగ, కార్మిక నేత వామన రావు, సంస్కృత, ఆంధ్ర పండితులు వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్, విశ్రాంత ఐఏఎస్ అధికారిణి వైవీ అనురాధ, కేజీహెచ్ ఉప సూపరింటెండెంట్ డా. రాధాకృష్ణ, ప్రముఖ న్యాయవాది కెవి రామ మూర్తి, నిర్వాహక కమిటీ ప్రతినిధులు ప్రముఖ న్యాయవాది కె,నరసింహ మూర్తి, శ్రీరంగం దివాకర్, ఆకెళ్ళ రమణమూర్తి, నండూరి సుబ్రహ్మణ్యం, కె.రామభద్రుడు, నూకల సూర్య ప్రకాష్, సునీల్ మహంతి, హనుమంత్ రావు, కొత్తలంక మురళి కృష్ణ, పూడిపెద్ది శర్మ, డా. ఎల్ సుబ్రహ్మణ్యం, వేదుల శివ ప్రసాద్, ప్రముఖ బ్రాహ్మణా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇంగ్లాండ్ టార్గెట్ 399

విశాలాంధ్ర - పీయం పాలెం : విశాఖ వేదికగా జరుగుతోన్న రెండో టెస్టులో భారత్ రెండో ఇన్నింగ్స్ ముగిసింది. మూడో రోజు 28/0తో బ్యాటింగ్ కొనసాగించిన భారత్ 255 పరుగులకు ఆలౌటైంది. గిల్(104)శతకంతో రాణించగా, అక్షర్(45), శ్రేయస్(29), అశ్విన్ (29) ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు తక్కువ స్కోరుకే ఔటయ్యారు. హార్ట్‌లీ 4, రెహాన్ 3, జేమ్స్ 2, షోయబ్ ఒక వికెట్ తీశారు. అంతకు ముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేయగా, ఇంగ్లాండ్ 253 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగుల ఆధిక్యంతో బరిలోకి దిగిన భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 255 పరుగులకి ఆలౌట్ అయ్యింది. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ (104) శతక్కొట్టడంతో పాటు అక్షర్ పటేల్ (45) మెరుగ్గా రాణించడం వల్లే టీమిండియా అంత స్కోరు చేయగలిగింది. మిగతా బ్యాటర్లు మాత్రం పెద్దగా సత్తా చాటలేకపోయారు. దీంతో ఇంగ్లండ్ ముందు భారత్ 399 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించినట్టు అయ్యింది. ఇది చెప్పుకోవడానికి పెద్ద లక్ష్యమే అయినా తొలి టెస్టులో జరిగిన పరిణామాల దృష్ట్యా ఈ మ్యాచ్ గెలుపొందాలంటే భారత బౌలర్లు విజృంభించాల్సి ఉంటుంది. ఇంగ్లండ్ బ్యాటర్లను క్రీజులో నిలదొక్కుకునే అవకాశం ఇవ్వకుండా వికెట్లు తీస్తూ ఉండాలి. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులకి ఆలౌట్ అయ్యింది. యశస్వీ జైస్వాల్ (209) ద్విశతకంతో చెలరేగి, భారత జట్టుకి భారీ స్కోరుని అందించగలిగాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు భారత బౌలర్ల ధాటికి 253 పరుగులకే కుప్పకూలింది. జస్‌ప్రీత్ బుమ్రా తాండవం చేసి, ఇంగ్లండ్ బ్యాటింగ్ పతనాన్ని శాసించాడు. అతడు ఏకంగా ఆరు వికెట్లు పడగొట్టాడు. తన బౌలింగ్‌తో ఇంగ్లండ్ బ్యాటర్లకు ముచ్చెమటలు పట్టించాడు. ఇక కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు తీయగా, అక్షర్ పటేల్ ఒక వికెట్ పడగొట్టాడు. మన భారత బౌలర్లు ఇదే జోరు రెండో ఇన్నింగ్స్‌లోనూ ప్రదర్శిస్తే ఈ మ్యాచ్ టీమిండియాదే.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

విశాలాంధ్ర - రంపచోడవరం : జిల్లా ఎస్పీ తుహిన సిన్హా ఆదేశాల మేరకు రంప చోడవరం ఏఎస్పీ జగదీష్ అడహళ్లి ఆధ్వర్యంలో రంపచోడవరం సీఐ వాసా వెంకటేశ్వరావు అలాగే రంపచోడవరం ఎస్సైలు ఎం మోహన్ కుమార్ రాబోవు ఎన్నికల దృష్ట్యా రంపచోడవరం మండలం పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్ లను సందర్శించడం జరిగింది. పోలింగ్ స్టేషన్ ల వద్ద సెక్యూరిటీ ఏర్పాట్లు పరిశీలించడం జరుగింది.

కుటుంబ కలహాలతో రైతు ఆత్మ హత్య

విశాలాంధ్ర - ఎటపాక : రైతు కూలి బాలర్మరణం నికి పాల్పడిన ఘటన ఎటపాక మండలం నర్సింగ పేట లో చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రామ్ గోపాల్ పురం పంచాయతీ, నర్సింగపేట(నల్ల కుంట)గొంది కామేశ్వరరావు(36)గత కొన్ని రోజులు గా కుటుంబంలో కలహాలు రావడం తో ఆదివారం ఉదయం మనస్తపం చెంది పురుగులు మందు సేవించి మృతి చెందాడు. ఈకేసుని ఎటపాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏడాది పూర్తితో నిర్వాహకులు సెలబ్రేషన్

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : చాపరై జలపాత నిర్వహణకు పాడేరు ఐటీడీఏ పరిధిలో తీసుకొని ఏడాది పూర్తి కావడంతో ఆదివారం చా పురాయి నిర్వా హకులు వ్యాపా రస్తులు స్థానిక సర్పంచ్ వెంకట్రావు వైస్ సర్పంచ్ జగ్గునాయిడ్ల ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి సెలబ్రేషన్ చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వైస్ సర్పంచులు మాట్లాడుతూ పాడేరు ఐటీడీ ఏ చాపరై జలపాత నిర్వహణకు శ్రీకారం చుట్టి స్థానిక గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ఎంతో శుభ పరిమాణమని వారు కొనియాడారు. అదే విధంగా గతంలో చాపురాయి అభివృద్ధికి ఆమడ దూరం ఉండేదని ఐటీడీఏ పరిధిలో పోవడంతో చాపరాయి కొత్త కొత్త అంగులతో అభివృద్ధి చేయడం ఎంతో సంతోషకరమని వారు చెప్పారు. దేశ విదేశాల నుండి విచ్చేసిన పర్యటకులకు చాపురాయి అందాలు కట్టిపడేస్తున్నాయని వారు చెప్పారు. మరింత అభివృద్ధి చాపురాయి ముందుకు సాగుతూ స్థానిక యువతకు మరి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ శెట్టి వ్యాపారస్తులు చాపు రాయి నిర్వాహకులు అప్పారావు సుమన్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏయూను సందర్శించిన ఎస్టీ కమీషన్ సభ్యులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ఈ రోజు సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశంమై వివిధ అంశాలపై చర్చించారు. ఏయూలో విద్యార్థుల అబి వృద్ధికి ఉపయుక్తంగా చేపడుతున్న నూతన ప్రాజెక్టుల ప్రగతిని వీసీ స్వయంగా వివరించారు. ఇటీవల ఏయూ జాతీయ స్థాయిలో నాక్ గ్రేడింగ్‌లో 3.74 సాధించిందని తెలియజేశారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమంగా ఏయూ నిలవడం పట్ల వడిత్యా నాయక్ సంతోషం వ్యక్తం చేశారు. ఏయూ సాధిస్తున్న ప్రగతికి, వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి పనితీరును ప్రశంసించి వడిత్యా నాయక్ సత్కరించారు. అనంతరం ఏయూ తరపున వడిత్యా నాయక్‌కి పుష్పగుచ్ఛం ని వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

ఘనంగా ప్రపంచ కేన్సర్ దినోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం : క్యాన్సర్ని పూర్తిగా నిర్మూలించాలి, డాక్టర్.నవ్య ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ మరియు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో వేముల వలస కూడలి నందు క్యాన్సర్ ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణురాలు డాక్టర్. నవ్య మాట్లా డుతూ క్యాన్సర్ అనేది ప్రస్తుతం ఎంతో భయంధానులకు గురిచేస్తున్న వ్యాధి. అవగాహన లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ కార్యక్రమం కి ఆర్ఎంపీ జోనల్ అధ్యక్షుడు, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ చైర్మన్ జంగం జోషి అధ్యక్షత వహించారు. ఈ ఫౌండేషన్ కార్యదర్శి కోన ప్రకాష్, టీం సభ్యులు సత్య రాధిక మేఘన, డాక్టర్ హేమలత. సంతోషి, నవ్య హాస్పటల్ అధినేత జానకి రామ్, జయరావు, స్థానిక గ్రామీణ వైద్యులు పి.సుధాకర్ రెడ్డి, కే.ఎస్.రావు, పి.కనకారావ,వినోద్, వాసు, పాల్గొన్నారు.

చింతపల్లిలో ఘనంగా సువార్త స్వస్థత సభలు

విశాలాంధ్ర - చింతపల్లి : మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో గడచిన మూడు రోజులుగా నిర్వహిస్తున్న సువార్త స్వస్థత సభలో మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. దైవ వర్తమానికులు, అంతర్జాతీయ సువార్తికులైన రవి అబ్రహం (వకీల్) ముఖ్య వక్తగా, దైవజనులకు ఏసుక్రీస్తు సువార్తను ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మూడవ రోజు అయిన శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె రవి అబ్రహంచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి సువార్త స్వస్థత సభలు దైవ జనులకు ఎంతో ఆత్మ సంతృప్తిని, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పంచేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా దైవ సువార్తికులు ఆమెను ఘనంగా సన్మానించారు.

బాబు షూరిటీ... భవిష్యత్తు గ్యారంటీతో ప్రతి కుటుంబానికి రక్ష

తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర - చింతపల్లి : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ప్రతి కుటుంబానికి రక్ష అని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణ చంద్రరావు అన్నారు. ఆ పార్టీ అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్య క్షుడు ఎల్.నాగ భూషణంతో కలిసి మండలంలోని మల్లవరం కందులు గాదే గ్రామాలలో ఆదివారం బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం అధికారం లోకి వస్తే 6 గ్యారంటీ లతో ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడం జరుగు తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్డులు నమోదు చేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బూత్ కన్వీనర్లు ముత్యం పెద్ద బాబు, అనిల్, గోవింద్, సుబ్బారావు, మంగులు పాల్గొన్నారు.

ఏబులం గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు

విశాలాంధ్ర - జీకేవీధి : జీకేవీధి మండలం రింతాడ పంచాయతీ ఏబులం గ్రామంలో ఏడో వార్డు మెంబర్ కంకిపాటి చంటి వీధీపాలను ఏర్పాటు చేస్తున్నారు. వీధీదీపాలు ఏర్పాపు చేయాలని రింతాడ సర్పంచ్ బబ్బిలి లక్ష్మిను కలిసి విన్నవించగా వీటి ఏర్పాటు చేస్తు న్నారు. ఏబులం సెంటర్ చెలకవీధి, కుమ్మర వీధి గ్రామాలకు వీధి దీపాలు వేయడం జరిగింది. పంచాయతీల్లో అన్ని ప్రాంతాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు, ఎలక్ట్రిషన్ వారు కొర్రా అర్జున్, మొట్టడం దొరబాబు, ఏబులం కుమ్మర వీధి గ్రామస్తులు కంకిపాటి బాబురావు, జాగరపు మల్లేశ్వరరావు, సాగిన విష్ణుమూర్తి, గొల్లోరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ డి.కొత్తూరు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 6 లక్ష రూపాయల అంచనా వ్యయంతో కొంగపాకలు ఆర్అండ్‌బి నుండి డి.కొత్తూరు గ్రామానికి గ్రావెల్ రోడ్డు పనులను శనివారం సర్పంచ్ నడిగొట్ల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడి రామన్న, వార్డు సభ్యులు కాసులమ్మ, విరమల్ల కృష్ణ, వాలంటీర్ నాగేశ్వరరావు, గ్రామస్థులు రాంబాబు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చేయూత వారియర్స్ ట్రస్ట్ అండ : చైర్మన్ రమణ

విశాలాంధ్ర - చింతపల్లి : దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న సాక్షి దినపత్రిక మాజీ పాత్రికేయుడు కిల్లో చంద్ర మోహన్ నాయుడు కుటుం బానికి ఆర్థిక అండగా ఉండేందుకు చేయూత వారి యర్స్ ట్రస్ట్ ద్వారా ప్రతినెల 1000 రూపాయలు వితరణగా అందించడం తమకు సంతృప్తి నిస్తుందని చేయూత వారియర్స్ ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ అన్నారు. ఫిబ్రవరి మాసానికి సంబంధించి 1000 రూపాయలను ఆదివారం ట్రస్ట్ సభ్యులతో కలిసి ఆయన చంద్రమోహన్ నాయుడు నివాసానికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షి దినపత్రికకు మొట్టమొదటి పాత్రికేయునిగా పనిచేసిన చంద్రమోహన్ నాయుడు ఈ విధంగా దీర్ఘకాలిక వ్యాధికి గురికావడం బాధ కలిగిస్తుందన్నారు. భార్య ముగ్గురు పిల్లలతో పోషణ భారంగా మారి ఇబ్బంది పడు తున్న చంద్రమోహన్ నాయుడు కుటుంబానికి చేయూత వారియర్స్ ట్రస్ట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఆ కుటుంబానికి ప్రతినెల వెయ్యి రూపా యలు అందించడం సంతృప్తికరంగా ఉందన్నారు. ఇటువంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను నిర్భాగ్యులను గుర్తించి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాజేష్, సత్యనారాయణ, లోవరాజు, గోవిందు పాల్గొన్నారు.

పాడేరులో తెదేపా పాగా వేసేనా : వైకాపా ఖాతాలో హ్యాట్రిక్ విజయం నమోదయ్యేనా

విశాలాంధ్ర - చింతపల్లి : పాడేరు శాసనసభ నియోజకవర్గంలో ఈ సారైనా తెదేపా పాగా వేసేనా అని నియోజక వర్గంలో చర్చ సాగుతోంది. ఈ నియోజక వర్గంలో ఇప్పటికే రెండు సార్లు విజయం సాధించి హేట్రిక్ విజయం సొంతం చేసుకునేందుకు వైకాపా పావులు కదుపుతోంది. 2014 లో గిడ్డి ఈశ్వరిని బరిలోకి దింపి విజయం సాధించిన వైకాపా 2019 లో కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి కి అవకాశం కల్పించి పాడేరులో రెండోసారి వైకాపా జండా ఎగుర వేశారు. 2024 లోనూ ఆ స్థానాన్ని కైవసం చేసుకుని హేట్రిక్ విజయం నమోదు చేసుకోవాలని వైకాపా అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సమన్వయ కర్తలకు పగ్గాలు అప్పగించి వారినే అభ్యర్థులుగా ప్రకటించి ముందుకు దూసుకు పోతుంటే తెదేపా నుంచి ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించక పోవడం, ఆ పార్టీలో పాత, కొత్త తరం నాయకుల మధ్య సమన్వయ లోపం అటు పార్టీ అధినాయకత్వానికి, ఇటు పార్టీ శ్రేణులను అయోమయానికి గురి చేస్తుంది. 2014 లో వైకాపా నుంచి గెలుపొందిన గిడ్డి ఈశ్వరి ఊహించని రీతిలో తెదేపాలో చేరి నియోజక వర్గ భాద్యతలు చేపట్టిన నాటి నుంచి ఆ పార్టీలో పాత తరం నాయకులు ఆమె పై గుర్రుగా ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తున్న తమను కాదని ఈశ్వరికి పార్టీ పగ్గాలు అప్పగించడం 2019 లో పాడేరు నియోజకవర్గ టిక్కెట్ ఆమెకే కేటాయించడం పై ఆ పార్టీ సీనియర్లు ఆనాడే వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ సారి కూడా తెదేపా టిక్కెట్ ఆమెకే ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లు కనిపిస్తున్నా. ఆ అవకాశం ఆమెకు రాకుండా చూడాలనే లక్ష్యంతో ఆ పార్టీ పాత తరం, కొత్త తరం నాయకులు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా పాత తరం నాయకుల్లో మాజీ మంత్రి మత్యరాస మణి కుమారి, బొర్రా నాగరాజు, దివంగత మాజీ ఎమ్మెల్యే ఎం వీ వీ సత్యనారాయణ తనయుడు, గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎం వీ వీ ప్రసాద్, కొట్టగుళ్ళి సుబ్బారావు, కొత్త తరం నాయకులలో కిల్లు రమేష్ నాయుడు లు పాడేరు తెదేపా టిక్కెట్ తమకే వస్తుందని చెప్పుకుంటూ ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తెదేపా, జనసేన పార్టీల మధ్య కుదిరిన పొత్తు తమకే లాభిస్తుందని ఆ పార్టీ నాయకులు ఆశతో ఉన్నారు. తెదేపాతో పొత్తు పెట్టుకున్న పార్టీకే ఇక్కడ అవకాశాలు కల్పించడం ఆనవాయితీ అని, అది మాకు కలసి వచ్చే అంశమని జనసేన పార్టీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం మన్య ప్రాంతంలో బలంగా ఉన్న వైకాపాను ఎదుర్కోవాలంటే ఖచ్చితంగా పాడేరులో తెదేపాకు తప్పకుండా టిక్కెట్ కేటాయించాలి. ఇదే క్రమంలో ఆ పార్టీలో నాయకుల మధ్య లోపించిన సమన్వ యాన్ని తిరిగి తీసుకు రావలసిన అవసరం అధిష్టానం పై ఎంతైనా ఉంది. ఇప్పటి నుంచే ఆశావహులను బుజ్జగించి పార్టీ ఏకతాటిపై పని చేయవలసిన అవసరం ఉందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. పాడేరు నియోజకవర్గంలో వైకాపాకు దీటైన ప్రత్యర్థి తెదేపాయేనని, ఇక్కడ తెదేపా నాయకుల మధ్య సమన్వయం కుదరక పోతే ఆ పార్టీ తీవ్రంగా నష్టపోయే అవకాశాలు లేకపోలేదని ఈ ప్రాంతీయులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నుంచి వీ వీ టి జీ తెగకు చెందిన వంతల సుబ్బారావు క్షేత్ర స్థాయిలో తన బలాన్ని పెంచుకుంటూ గ్రామ గ్రామాన సుడిగాలి పర్యటన లు చేస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, వైకాపా, తెదేపా ల మధ్య రసవత్తర పోరు సాగే అవకాశాలు ఉన్నప్పటికీ తెదేపాలో నాయకుల మధ్య సమన్వయ లోపం ఆ పార్టీ శ్రేణులను అభద్రత భావానికి గురి చేస్తుంది. ఇప్పటికైనా ఆ పార్టీ అధిష్టానం ముందు చూపుతో నాయకులు, ఆశావహులను పిలిపించి మాట్లాడి సమస్యను పరిష్కరించి పార్టీ శ్రేణులలో ఉన్న అయోమయ పరిస్థితికి తెరదించాలని పాడేరు నియోజకవర్గ తెదేపా శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అభినందన సభ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లిలో ఏఎస్ డి ఎస్ సమావేశ హాల్ లో ఆదివారం మండల అధ్యక్షులు టి నాగమణి అధ్యక్షతన జరిగిన సభలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్రఅధ్యక్షులు, లోత, రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు తమ సమస్యలుకోసం సిఐటియు ఆధ్వర్యంలో 42 రోజులుగా సమ్మె చేపట్టి విజయం సాధించడం అభినందనీయం అని అన్నారు సమ్మెతో మంత్రులు దిగివచ్చి పరిష్కారానికి హామీ ఇవ్వడంతో 11 హామీలకు గాను 10 హామీలు సాధించారని ఇదే ఉద్యమం రానున్న రోజుల్లో అంగన్వాడీలు మిగిలిన డిమాండ్స్ పరిష్కారానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూ నెం సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కొమరం పెంటయ్య గిరిజన సంఘం నాయకులు పులి సంతోష్ కుమార్ అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు సున్నం రంగమ్మ యుటిఎఫ్ నాయకులు సోడి నాగేశ్వరరావు డివిసత్యనారాయణ అంగన్వాడి వర్కర్స్ మండల కార్యదర్శి రాజేశ్వరి అంగన్వాడి వర్కర్స్ అండ్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా అధికారంలో వస్తే మమ్మల్ని ఆదుకోండి

రేషన్ డీలర్స్, కరాటి మాస్టర్స్, గిడ్డి ఈశ్వరికి వినతి పత్రాలు సమర్పణ

విశాలాంధ్ర - అల్లూరి జిల్లా పాడేరు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మాకు ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని పాడేరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కి ఔట్సోర్సింగ్ రేషన్ డీలర్స్ అలాగే కరాటే మాస్టర్స్ వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా రేషన్ డీలర్స్ కరాటి మాస్టర్‌తో గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని రకాల సరుకులు డీలర్ దుకాణాల వద్ద దొరికేవని నేడు బియ్యం తప్ప మరొక వస్తువు దొరకని పరిస్థితి నెలకొందని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని రకాల వస్తువులు డీలర్ దుకాణాల వద్దని దొరికే విధంగా చర్యలు తీసుకుంటారని ఆమె అన్నారు. అలాగే కరాటే మాస్టర్స్ ప్రతి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎక్సర్సైజ్ కరాటి నేర్పించినందుకు ఎంతో కొంత ఆండోర్యం ఉండేదని నేడు వైసిపి ప్రభుత్వం వచ్చినాక అది ఇవ్వడం వదిలేశారని అన్నారు. మీ సమస్యను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని ఆమె ఆమె ఇచ్చారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని సంక్షేమంతో పాటు అభివృద్ధి గిరిజన గ్రామాల్లో జరుగుతుందని ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వచ్చే సర్వత్రిక ఎన్నికల్లో ఓటుతో వైసిపి ప్రభుత్వాన్ని మీరందరూ బుద్ధి చెప్పాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి గంగ పూజారి శివకుమార్ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేవల్ కమాండ్, ఎస్.బి.సి వెలమ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - పెందుర్తి : నేవల్ కమాండ్, ఎస్.బి.సి వెలమ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం జీవీఎంసీ 95 వ వార్డు చీమలాపల్లి సమీపంలోని జవహర్ లాల్ ఐటిఐ ప్రాంగణంలో ఆదివారం వేడుకగా జరిగింది. కుటుంబ సభ్యులతో ఉద్యోగులు పాల్గొని వనభోజనాలు చేసి సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. వెలమ సామాజిక వర్గీయుల అభివృద్ధి భవిష్యత్తు కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించారు. 1000 మందికి పైగా వెలమ సభ్యులు పాల్గొన్న ఆత్మీయ సమావేశం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఐటిఐ రిటైర్డ్ ప్రిన్సిపల్ యడ్ల సత్యనారాయణ, సంఘం గౌరవాధ్యక్షుడు ఎస్వి రమణ, ప్రధాన కార్యదర్శి రామునాయుడు, అధ్యక్షుడు ఆర్ పి నాయుడు, కోశాధికారి ఎల్. దేముడు, జవహర్లాల్ ఐటిఐ ప్రిన్సిపాల్ మేడిశెట్టి ఈశ్వరరావు, వెలమ సంఘం సీనియర్ నాయకులు రాయవరపు వెంకటరావు, జనార్ధన్, రవి, సతీష్, రమణ, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విస్తరణ మాట దేవుడెరుగు.. రోడ్డు బాగు చేయండి మహా ప్రభు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం రేవిడి నుండి అయినాడ వరకు ఉన్న రోడ్డు విస్తీర్ణ కోసం మూడేళ్ల క్రిందట శంకుస్థాపన చేయడం జరిగినది శంకు స్థాపన చేసిన నాటి నుండి పనులు నత్తనడకన సాగుతూ కల్వర్టుల నిర్మాణంకే పరిమితమై కొంతమేర మాత్రమే పూర్తి చేయడం జరిగిన కూడా రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా గుంతలు తవ్వి కొన్నిచోట్ల గ్రావెలతో రోడ్డుకు వేసే మెటీరియల్ కప్పి వదిలేసారు ఏం జరిగిందో తెలియదు కానీ పనులు మాత్రం అర్ధాంతరంగా ఆపేశారు ఫలితంగా వర్షాలు పడినప్పుడు వాహనాలు రాకపోకల వల్ల రోడ్డు తవ్వి అభివృద్ధి పనులు చేసిన చోట పెద్దపెద్ద గుంతలుగా ఏర్పడడమే కాకుండా ఉన్న రోడ్డు కూడా పూర్తిగా ధ్వంసం అయిపోయింది ఫలితంగా సుమారు రేవిడి నుండి అయినడు వరకు చుట్టుపక్కల 20 గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అధికారులు రావడం పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పడం తప్ప పనులను ముందుకు తీసుకుని వెళ్లి పని పూర్తి ఏనాడూ చేయలేదు ఏళ్లు గడుస్తున్నా పని పూర్తి అవ్వకపోవడంతో రోడ్డు విస్తరణ మాట దేవుడెరుగు ఉన్న రోడ్డు అయినా కాస్త బాగు చేసినట్లయితే ప్రమాదాల నుండి బయట పడవచ్చు అని స్థానికులు వాపోతున్నారు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక గ్రామాల్లో ఉండే గర్భిణీ స్త్రీలు వాహనాల్లో ఈ రోడ్డు గుండా ప్రయాణించడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రజల అవసరాలను గుర్తించి రోడ్డు పనులను పూర్తి చేస్తారని స్థానికులు విన్నవించుకుంటున్నారు సుమారు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రైతులు ఎక్కువగా కూరగాయలు పంట సాగు చేస్తూ ఈ రోడ్డు గుండాని ఆనందపురం, తగరపువలస, విజయనగరం మార్కెట్కు ప్రతిరోజు ఉదయం 3 గంటల నుంచి వాహనాలు వేల సంఖ్యలో తిరుగుతూ వస్తువులను తీసుకెళ్తూ ఉంటారు రోడ్డు అధ్వాన స్థితిలో ఉండటం వల్ల రైతులకు ప్రతిరోజు నరకయాతనే కూరగాయలు వాహనంతో ఉన్న వాహనాలు బరువు ఎక్కువగా ఉండటం వల్ల గుంతల రోడ్డు ద్వారా ప్రయాణించటం మరిన్ని ప్రమాదాలు దారితీస్తుందని స్థానిక గ్రామస్తులు అంటున్నారు రోడ్డు విస్తరణ చేస్తామని చెప్పి ఉన్న రోడ్డును కూడా పాడుచేసి ఎటూ కాకుండా రోడ్డుని సగం పనులు చేసి మధ్యలో వదిలేశారని అధికారులు ఇప్పటికైనా పూర్తిగా దృష్టి పెట్టి రోడ్డు పనిని పూర్తి చేస్తారని వాహనదారులు మొరపెట్టుకుంటున్నారు.

బత్తిరికే మా మద్దతు అంటున్న గిరి'జనం'

విశాలాంధ్ర - హుకుంపేట : అరకు నియోజకవర్గం స్థానిక మండలం గూడ గ్రామానికి చెందిన బత్తిరి రవిప్రసాద్ గారికి సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉందని నియో జకవర్గ ప్రజలందరికీ విదితమే. కాంగ్రెస్ పార్టీలో గౌరవ శ్రీ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం రాకముం దు నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ తదుపరి తన బిడ్డ వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైయస్ అర్ సిపి 2009 ,2014,2019 సంవ త్సరాలలో పార్టీ విజ యబావుటా ఎగరవేయుటకూ స్థానిక నాయకు లతో కలిసి అహర్నిశలు శ్రమించి పార్టీ గెలుపు కై తన వంతు గా ఎనలే ని సేవలు అందించి ఇప్పుడు 2019 సం. గెలు పు తర్వాత గౌరవ శ్రీ వైయ స్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పార్టీ కార్యక్రమాలు అయినటువంటి గడప గడప కు మన ప్రభుత్వం, మానమ్మకం నువ్వే జగనన్న, జగన న్న సురక్ష,ఆరోగ్య సంరక్షణ, వైఎపినీడ్స్ జగన్, పల్లెకు పోదాం, ఆడుదాం ఆంధ్రా వంటి పలు కార్యక్రమాల్లో తనదైన శైలిలో ఈకార్యక్రమాల్ని తన అనుభవాలను జోడించి ప్రజల ముందు వుంచిన ఘనత బత్తిరిది.

బత్తిరి రవిప్రసాద్ రాజకీయ ప్రయాణం : ఈయన కాంగ్రెస్ హయాంలో గూడ సర్పంచ్,ఎంపీటీసీ, హుకుంపేట వైస్ ఎంపిపిగా ప్రజలకు సేవలందించా రు.సర్పంచ్ల ఫోరం రాష్ట్ర వైస్ ప్రెసి డెంట్, సర్పంచ్ల ఫోరం డివిజన్ అధ్యక్షుడు,ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ పదవుల్లో అరకు నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి,డీసీసీ ప్రధాన కార్యదర్శి జిల్లా యువ జన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పిసిసి కార్యదర్శి ఇలా అనేక పదవుల్లో పనిచేశారు.అరకు నియోజకవర్గ ప్రజలు కూడా ఇంత అనుభవం కలిగిన వ్యక్తి పార్లమెం ట్ స్థాయికి వెళ్లి మాసమస్యల్ని మా గొంతె తన గొంతు గా పార్లమెంట్ లో వాణి వినిపించగల రని నియోజకవ ర్గ ప్రజలు కూడా కోరుకొంటున్నారు.తన రాజకీయ అను భవాన్ని పార్టీ గుర్తించి,పార్టీకి విధేయుడై పార్టీ కి కట్టుబ డి ఉన్నందున బత్తిరికి అరకు ఎంపీ టిక్కెట్ కేటాయించి సముచిత స్థానం కల్పించి నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారు.

అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర - జీకేవీధి : జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ కాకనూరి గ్రామానికి చెందిన నాయిని మాణిక్యం అనే టీడీపీ కార్యకర్త అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఎన్ని పార్టీలు వచ్చినా గాని ఏ పార్టీలోకి కూడా వెళ్లకుండా నేటి వరకు టిడిపిలోనే ఉండేవారని, టీడీపీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవారని పలువురు చెప్పారు. మాణిక్యం అంతిమయాత్రకు చుట్టు పక్కల పంచాయతీల ప్రజలు భారీగా తరలివచ్చారు.